క్లుప్తంగా

నేడు రాష్ట్రస్థాయి బీసీ సమ్మేళనం

తలకొండపల్లి: నగరంలోని నాగోల్ శుభం కన్వెన్షన్‌లో గురువారం ఉదయం 10గంటలకు రాష్ట్రస్థాయి బీసీ సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, సర్పంచ్ బక్కి కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆలె భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, బీజేపీ తెలంగాణ ఇన్‌చార్జి తరుణ్‌చుగ్, ఓబీసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి హాజరవుతారని చెప్పారు. ఓబీసీలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

తలకొండపల్లి: మండల పరిధిలోని వెల్జాల్‌లో గురువారం ఉదయం 9గంటలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సర్పంచ్ సంగీతాశ్రీనివాసుయాదవ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. జడ్చర్ల అమోఘ్ ఆస్పత్రి సహకారంతో నిర్వహిస్తున్న ఈ శిబిరంలో అపెండిక్స్, హెర్నియా, ఫైల్స్, ఫిస్టులా, ఫ్రీజర్, వరి బీజము, థైరాయిడ్, కిడ్నీ, గర్భసంచి, తదితర వ్యాధుల చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నారు. ప్రజలు వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

వైభవంగా శిఖర స్థాపన



శిఖర స్థాపన పూజలు చేస్తున్న పండితులు

ఆమనగల్లు: పట్టణంలోని విద్యానగర్ కాలనీలోని అభయాంజనేయస్వామి ఆలయంలో బుధవారం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య శిఖర స్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు గూడ కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో అర్చకులు రాధాకృష్ణ, అప్పన్న, వరప్రసాద్ శాస్త్రిల సహకారంతో పూజలు కొనసాగాయి. ఈ సందర్భంగా ఆలయంలో హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. పూజా కార్యక్రమాల్లో సంఘ సేవకుడు పాపిశెట్టి రాము, నాయకులు లింగయ్య, రామ్మోహన్, నర్సింహ, నయనాచారి, శివలింగం, వెంకటయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు సన్మానం



కమిషనర్‌ను సన్మానించిన స్రవంతి

ఇబ్రహీంపట్నం: స్పెషల్ గ్రేడ్ ప్రమోషన్ పొందిన ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ యూసుఫ్‌ను చైర్ పర్సన్ కప్పరి స్రవంతి బుధవారం సన్మానించారు. మున్సిపల్ సిబ్బందితో కలిసి పదోన్నతి పొందిన యూసుఫ్‌కు శాలువ కప్పి అభినందనలను తెలిపారు.

యూజీడీ పనులు ప్రారంభం

తుర్కయంజాల్: వార్డు అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నానని కమ్మగూడ 18వ వార్డు కౌన్సిలర్ సునీల్ అన్నారు. బుధవారం కమ్మగూడలోని వశిష్ట ఎన్‌క్లేవ్ ఫేజ్-3లో అంతర్గత డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం కాలనీ వాసులు కౌన్సిలర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బద్రు, దశరథ, శ్రీకాంత్, మల్లేశ్, రాము తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించేందుకే 'సీఎం కప్'



ఆమనగల్లు: విజేతలతో అధికారులు, ప్రజాప్రతినిధులు



తలకొండపల్లి: ప్రశంసా పత్రాలు అందజేసిన ప్రజాప్రతినిధులు



యాచారం: బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ సుకన్య

- ముగిసిన క్రీడా పోటీలు
- విజేతలకు బహుమతుల అందజేత

తలకొండపల్లి: విద్యార్థులు చదువుతోపాటుగా క్రీడలపై దృష్టి సారించాలని ఎంపీపీ తిర్మణీ నిర్మలాశ్రీశైలంగౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు బుధవారంతో ముగిశాయి. వాలీబాల్‌లో పడకల్ టీం విన్నర్‌గా, రన్నర్‌గా దేవుని పడకల్, కబడ్డీలో తలకొండపల్లి టీం విన్నర్‌గా, రన్నర్‌గా కర్కాస్‌తండా, ఖోఖోలో వెల్జాల్ టీం విన్నర్‌గా, గట్టుఇప్పలపల్లి టీం రన్నర్‌గా నిలిచాయి. ఎంపీపీతో పాటు, సర్పంచ్‌లు లలిత, కుమార్, ఉప సర్పంచ్ అనిల్ విజేతలకు బహుమతులను అందజేశారు. గెలుపొందిన క్రీడాకారులు ఈ నెల 22 నుంచి 24 వరకు సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొననున్నట్లు పీఈటీ మల్లేశ్ తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్ క్రీడాకారులకు భోజన వసతి కల్పించారు. సర్పంచ్ బక్కి కుమార్ రూ.6వేల విలువ చేసే క్రీడా దుస్తులను క్రీడాకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రఘు, పీఈటీలు పాండు, రఘుమారెడ్డి, పరమేశ్, కృష్ణ, రాజేశ్, శ్రీకాంత్, రాకేశ్, శంకర్, జ్యోతయ్య, పంచాయతీ కార్యదర్శులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి విజేతలకు రూ.51వేలు: జెడ్పీటీసీ దశరథనాయక్

కడ్తాల్: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన సీఎం కప్-2023 క్రీడా పోటీలు బుధవారం విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు, ప్రశంస పత్రాలు అందించారు. కబడ్డీలో ప్రథమ బహుమతి కానుగుబావితండా, ద్వితీయ బహుమతి పెద్దారెడ్డి చెరువు, ఖోఖోలో ప్రథమ స్థానంలో మైసిగండి, ద్వితీయ స్థానంలో కడ్తాల్, వాలీబాల్‌లో కడ్తాల్ హనుమాన్ యూత్ ప్రథమ స్థానంలో నిలవగా, మైసిగండి ద్వితీయ స్థానంలో నిలిచింది. పురుషుల 400 మీటర్ల పరుగుపందెంలో నవీన్, ధోని విజేతగా నిలవగా, 100 మీటర్ల పరుగుపందెంలో రాజ్‌కుమార్, నందు విజేతలుగా నిలిచారు. మహిళల విభాగం 400మీటర్ల పరుగుపందెంలో వర్షిత, మాధవి,100 మీటర్ల పరుగులో హారిక, కీర్తన విజేతలుగా నిలిచారు. మండలానికి చెందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిస్తే రూ.51వేల నగదు బహుమతి ఇవ్వనున్నట్లు జెడ్పీటీసీ దశరథనాయక్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ ఆనంద్, ఎంపీడీఓ రామకృష్ణ, తహసీల్దార్ మురళీకృష్ణ, సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, భారతమ్మ, విఠలయ్యగౌడ్, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, హెచ్‌ఎం జంగయ్య, ఏఎస్‌ఐ సీతారాంరెడ్డి, ఉప సర్పంచ్ రామకృష్ణ, పీడీ చంద్రమోహన్, పీఈటీ భీముడు, నాయకులు నర్సింహ, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆమనగల్లు జెడ్పీహెచ్ఎస్‌లో..

ఆమనగల్లు: పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్‌లో మూడు రోజులుగా నిర్వహించిన సీఎం కప్ క్రీడలు బుధవారంతో ముగిసాయి. ఈ మేరకు పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విజేతలకు ప్రశంస పత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనితా, జెడ్పీటీసీ సభ్యురాలు అనురాధ, మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, సీఐ ఉపేందర్, తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ ఫారుఖ్‌హుస్సేన్, లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షుడు రాము తదితరులు ఉన్నారు.

మంచాల మండల కేంద్రంలో..

మంచాల: మండల పరిధిలో చేపట్టిన సీఎం కప్ క్రీడాపోటీలు బుధవారంతో ముగిశాయి. మండల కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడోత్సవాల్లో వాల్‌బాల్‌లో పటేల్ చెరువు తండాకు మొదటి బహుమతి, దాద్‌పల్లికి ద్వితీయ బహుమతి. ఖోఖోలో ఆరుట్ల జట్టు గెలుపొందగా, మంచాల రన్నరప్‌గా నిలిచింది. ఫుట్‌బాల్‌లో మంచాల ప్రథమ, ఆరుట్ల ద్వితీయ స్థానంలో నిలిచాయి. కబడ్డీలో పటేల్ చెరువు తండా విజేతగా నిలువగా, దాద్‌పల్లి ద్వితీయ బహుమతి అందుకుంది. 100 మీటర్ల రన్నింగ్‌లో మొదటి, ద్వితీయ బహుమలు మంచాల గ్రామస్తులు గెలుచుకున్నారు. 400 మీటర్ల రన్నింగ్‌లో మంచాలకు మొదటి బహుమతి రాగా ద్వితీయ బహుమతి చెన్నారెడ్డిగూడ గ్రామస్తులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల ఎంపీటీసీ సభ్యుడు, బీఆర్‌ఎస్‌మండల అధ్యక్షుడు రమేశ్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ తేజ్ సింగ్, పీఈటీలు వెంకటేశ్, శ్రీనివాస్, శేఖర్, హేమలత, పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన 'సీఎం కప్-23'

ఇబ్రహీంపట్నం: మూడు రోజులుగా చర్లపటేల్‌గూడలోని మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలో నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్-2023 క్రీడా పోటీలు బుధవారంతో ముగిసాయి. ఖోఖోలో చర్లపటేల్‌గూడ, కబడ్డీ పోటీల్లో పోచారం, వాలీబాల్‌లో దండుమైలారం, అథ్లెటిక్స్ గేమ్స్‌లో ప్రథమ స్థానం చర్లపటేల్‌గూడ, ద్వితీయ స్థానంలో పోచారం గ్రామాల క్రీడాకారులు నిలిచారు. ఎంపీపీ కృపేశ్, సర్పంచ్ గీతారాంరెడ్డి విజేతలకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆంజనేయులు, తహసీల్దార్ రామ్మోహన్, ఇన్‌ఛార్జి ఎంపీడీఓ శ్రీనివాస్, మండల విద్యాధికారి వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, మండల కార్యాలయ సూపరింటెండెంట్స్, క్రాంతికిరణ్, పీఆర్ ఏఈ గుర్రం ఇంద్రసేనారెడ్డి, ఎస్‌ఐ మారయ్య తదితరులు పాల్గొన్నారు.

మైదానం ఏర్పాటుకు కృషి: ఎంపీపీ సుకన్య

యాచారం: మండల స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించేందుకు మైదానం ఏర్పాటుకు కృషి చేస్తానని ఎంపీపీ కొప్పు సుకన్య అన్నారు. మూడు రోజులుగా సాగిన సీఎం కప్ క్రీడా పోటిలు బుధవారం ముగిశాయి. గెలుపొందిన క్రీడా జట్లకు ఆమె బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు జంగమ్మ, ఎంపీడీఓ విజయలక్ష్మి, తహసీల్దార్ సుచరిత, యాచారం సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం: విజేతలకు షీల్డ్ అందజేస్తున్న ప్రజా ప్రతినిధులు



మంచాల: బహుమతులు అందజేస్తున్న రమేశ్ తదితరులు



కడ్తాల్: ప్రశంసా పత్రాలు అందుకున్న క్రీడాకారులు

సీఎంఆర్‌ఎఫ్.. పేదలకు వరం

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



యాచారం: ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

యాచారం: సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంగా మారిందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తక్కళ్లపల్లి తండాకు చెందిన రమావత్ భాస్కర్ కుమారుడు అఖిల్ అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడి వైద్య ఖర్చులకు ఎమ్మెల్యే సీఎంఆర్‌ఎఫ్ నుంచి రూ.2లక్షల ఎల్‌ఓసీను బుధవారం ఇబ్రహీంపట్నం క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏడేళ్లలో నియోజకవర్గంలో రూ.15కోట్ల వరకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో తక్కళ్లపల్లి తండా సర్పంచ్ జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

'పేదలకు అండగా బీఆర్‌ఎస్'

మంచాల: బీఆర్‌ఎస్ పేదలకు అండగా ఉంటుందని పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బహదూర్ అన్నారు. మండల పరిధిలోని ఎల్లమ్మ తండాకు చెందిన సపావట్ వనిత అనారోగ్యంతో చికిత్స పొందుతోంది. ఆమె వైద్య ఖర్చులకు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సీఎంఆర్‌ఎఫ్‌కు సిఫారసు చేయంగా రూ.2.50లక్షల ఎల్‌ఓసీ మంజూరైంది. ఈ మేరకు బుధవారం బాధితురాలి కుటుంబ సభ్యులకు ఎల్‌ఓసీ అందజేశారు. ఈ సందర్భంగా బహదూర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సహకారంతో పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందుతున్నాయనారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు వనపర్తి భద్రీనాథ్ గుప్తా, నాయకులు యాదగిరి, ప్రకాశ్ రెడ్డి, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

తలకొండపల్లి: మండల పరిధిలోని చంద్రధనకు చెందిన కోటమ్మ (56), చంద్రమౌళి(61) అనారోగ్యంతో మృతిచెందారు. ఉప్పల ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ సభ్యుడు ఉప్పల వెంకటేశ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.3వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఉపసర్పంచ్ సుధాకర్, నర్సింహ, శ్రీరామ్, వెంకటరెడ్డి, జాంగీర్ పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు పరిహారం ఇవ్వండి

మంత్రికి విన్నవించిన రైతులు



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న రైతులు

ఆమనగల్లు: కల్వకుర్తి ఎత్తిపోతల పథకం డీ-82 కాల్వ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందించాలని పోలేపల్లి, సింగంపల్లి రైతులు బుధవారం మంత్రి సబితారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఏళ్ల క్రితం కాల్వ నిర్మాణంలో భూములు కోల్పోయామని ప్రభుత్వం భూములు స్వాధీనం చేసుకున్నా నేటికీ పరిహారం అందించలేదని మంత్రికి వివరించారు. వెంటనే పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు ఆమె సానుకూలంగా స్పందించినట్లు రైతులు తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో గాయత్రినగర్ కార్పొరేటర్ ఓం ప్రకాశ్, పోలేపల్లి ఉప సర్పంచ్ అంజన్‌రెడ్డి, రైతులు, నాయకులు భగవాన్‌రెడ్డి, జగ్‌రామ్, శేఖర్‌గౌడ్, రాజు, వీరాసింగ్ తదితరులున్నారు.

23 వరకు పారిశుద్ధ్య పనులు

సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి

కడ్తాల్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. తెలంగాణ పంచాయతీ రాజ్, ఉపాధి కల్పన కమిషనర్ అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు ఆయన బుధవారం పారిశుద్ధ్య పనులకు శ్రీకారం చుట్టారు. పలు కాలనీల్లో పారిశుద్ధ్య పనులు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 23 వరకు పారిశుద్ధ్య పనులు చేపడతామన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఎటువంటి రోగాలు దరిచేరవని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ లాయక్‌అలీ, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, ఉప సర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు నరేందర్‌రెడ్డి, మహేశ్, నాయకులు అశోక్, వెంకటయ్యగౌడ్, యాదయ్య, జంగయ్య, కార్యదర్శి రాఘవేందర్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలకు వేదికగా ఆమనగల్లు

కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆమనగల్లు: మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా పనులు చేపడుతున్నామని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. బుధవారం ఆయన మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులలో టీయూఎఫ్ఐడీసీ రూ.15కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో రూ.102 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఆదర్శ మున్సిపాలిటీ తీర్చిదిద్దుతామన్నారు. ఆమనగల్లు ఆస్పత్రిని సీహెచ్‌సీగా 30 పడకలకు పెంచామని, త్వరలోనే భవన నిర్మాణ పనులు చేపడతామన్నారు. ఆమనగల్లుకు వ్యవసాయ శాఖ ఏడీఏ కార్యాలయం మంజూరైందని త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. మండల పరిధిలోని విఠాయిపల్లి మధ్య నుంచి త్వరలోనే ఆర్ఆర్ఆర్ రోడ్డు పనులు ప్రారంభమవుతాయని దీంతో పరిశ్రమల ఏర్పాటుకు ఆమనగల్లు వేదిక కానుందన్నారు. దీంతో నిరుద్యోగులకు, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు కృష్ణ, సుజాత, విక్రంరెడ్డి, కృష్ణయాదవ్, జ్యోతి, దివ్య, విజయ్‌కృష్ణ, రాధమ్మ, వెంకటయ్య, సోనిజయరాం, చెన్నకేశవులు, ఝాన్సీ, యాదయ్య, ఏఈ భార్గవ్, డీఈ యాదయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అర్జున్‌రావు, నాయకులు నిరంజన్‌గౌడ్, ఖలీల్, మాసుం, బాలకృష్ణ, రామకృష్ణ, రఘు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత పాటించిన ధాన్యానికి మద్దతు ధర

మండల వ్యవసాయశాఖ అధికారి అరుణకుమారి

ఆమనగల్లు: నాణ్యత ప్రమాణాలు పాటించిన ధాన్యానికి మద్దతు ధర లభిస్తుందని మండల వ్యవసాయశాఖ అధికారి అరుణ కుమారి అన్నారు. బుధవారం ఆమె పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని పరిశీలించి మాట్లాడారు. ధాన్యంలో తేమ 17శాతం, చెత్త తాలు 1శాతం, రాళ్లు, మట్టిపెళ్లలు, రంగుమారిన ధాన్యం 5శాతం, పూర్తిగా తయారు కాని ధాన్యం 3శాతం ఉండాలని రైతులకు సూచించారు. ఆమె వెంట వ్యయసాయ విస్తరణ అధికారి రాణి, రైతులు ఉన్నారు.

సర్పంచ్‌కు ఎమ్మెల్సీ పరామర్శ

తలకొండపల్లి: మండల పరిధిలోని వెంకటాపూర్ సర్పంచ్ పయ్యావుల రమేశ్ యాదవ్ తల్లి చెన్నమ్మ (76) అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్, ఎంపీపీ తీర్మణీ నిర్మలాశ్రీశైలంగౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహం పై పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు సర్పంచ్ రమేష్‌ను ఓదార్చారు. కార్యక్రమంలో శ్రీశైలంగౌడ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజ శాంతి

జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి

ఆమనగల్లు: ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజ శాంతికి దోహదపడుతాయని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రతిభానగర్ కాలనీకి చెందిన లలితా జంగయ్య యాదవ్‌ల ఆధ్వర్యంలో నిర్మించిన శివ లింగ, నందీశ్వర, ఎల్లమ దేవత, మల్లికార్జున స్వామి, బలిపీట ప్రతిష్ఠాపన మహోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్లతో కలిసి ఆచారి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ వ్యవస్థాపకులు లలితా జంగయ్య యాదవ్‌ల ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులను, నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఝాన్సీ, సుజాత, రాములు, కృష్ణనాయక్, విక్రం రెడ్డి, కృష్ణయ్య యాదవ్, జ్యోతి, నర్సింహ, దివ్య, శ్రీకాంత్‌సింగ్, విజయ్‌కృష్ణ, రాధమ్మ, వెంకటయ్య, సోని, శ్రీశైలం, యాదమ్మ, లక్ష్మణ్, చెన్నకేశవులు, రాంరెడ్డి, టిల్లుయాదవ్, అనిల్‌యాదవ్, అర్జున్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సంపాదనలో కొంత.. సమాజ హితానికి

పడకల్ జెడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల తీర్మానం

తలకొండపల్లి: మండల పరిధిలోని పడకల్ జెడ్పీహెచ్ఎస్‌లో 2006-07లో పదోతరగతి చదివిన 70మంది పూర్వ విద్యార్థులు సందడి చేశారు. బుధవారం పడకల్ గేట్ వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. వారికి విద్య చెప్పిన గురువులను సన్మానించారు. తమ సంపాదనలో కొంతభాగం సమాజహితానికి ఖర్చుచేద్దామని నిర్ణయించుకున్నారు. అనాథ చిన్నారులను చదివించాలని, దీర్ఘకాలిక రోగులకు సాయం అందించాలని, వెనుకబడిన కుటుంబాల ఆర్థికాభివృద్ధికి చేయూతనందించాలని తీర్మానించారు.



పడకల్ జెడ్పీహెచ్ఎస్ 2006-07 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



కడ్తాల్: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దశరథ్‌నాయక్



తుర్కయంజాల్: కంటి అద్దాలు అందజేస్తున్న హరిత

జెడ్పీటీసీ సభ్యుడు దశరథ్‌నాయక్

కడ్తాల్: కంటి సమస్యలతో బాధపడేవారు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు దశరథ్‌నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చరికొండ గ్రామంలో ఆయన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, వైద్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భారతమ్మ, ఎంపీటీసీ సభ్యుడు రాములుగౌడ్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ వీరయ్య, నాయకులు నర్సింహగౌడ్, యాదయ్య, వైద్యులు సంపూర్ణదేవి, సుధీర్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాతకోటతండాలో..

తలకొండపల్లి: మండల పరిధిలోని పాతకోటతండాలో బుధవారం సర్పంచ్ అలివేలు కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. దృష్టి లోపాలున్నవారికి అద్దాలు ఉచితంగా పంపిణీ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జీరానాయక్, గోపినాయక్, శ్రీను, ఉప సర్పంచ్ పద్మ, గురుసింగ్, కార్యదర్శి రమేశ్, మెడికల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

అపిల్ అవెన్యూ కాలనీలో..

తుర్కయంజాల్: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి హరిత అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్‌లోని 24వ వార్డు ఆపిల్ అవెన్యూ కాలనీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ప్రజలు ఈ శిబిరాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకట్‌రెడ్డి, డాక్టర్ ఐ.వంశీధర్, నాయకులు ధన్‌రాజ్ గౌడ్, కాలనీవాసులు ప్రభాకర్‌రెడ్డి, రమణ విశ్వం, శివరాం, రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.